


నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

19 గురువారం నవంబర్ 2026 పేజీలు: 3

రియల్ ఎస్టేట్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలిప్రజలను మోసం చేస్తున్న సంస్థలపై నిఘా పెట్టాలి - జాజుల లింగం గౌడ్



హైదరాబాద్, నవంబర్ 18 – సత్యనిష్ఠ: ఫ్రీ లాంచ్, ప్రత్యేక ఆఫర్లు, ఆకర్షణీయమైన హామీల పేరుతో అమాయక ప్రజలను, మధ్యతరగతి కుటుంబాలను మభ్యపెడుతున్న కొన్ని రియల్ ఎస్టేట్ సంస్థలపై ప్రభుత్వం నిఘా పెట్టాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. అనేక రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో నిర్మాణ పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయకుండా జాప్యం చేస్తూ, ఇళ్ల బుకింగ్ సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవితకాల కష్టార్జితాన్ని, పొదుపు చేసిన డబ్బును, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని సొంత ఇంటి కల కోసం పెట్టుబడి పెడుతున్న మధ్యతరగతి ప్రజలు ప్రాజెక్టుల జాప్యం కారణంగా ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ సంస్థలు ప్రభుత్వ నిబంధనలు, రెరా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని జాజుల డిమాండ్ చేశారు.

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- **సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్**
- **పేదలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్న న్యాయ సేవాధికార సంస్థ**
- **కోదాడ ఆర్డీవో కార్యాలయంలో న్యాయ అవగాహన సదస్సు**



కోదాడ – నవంబర్ 18 (సత్యనిష్ఠ) జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించు కుని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా బుధవారం కోదాడ పట్టణంలోని ఆర్డీవో కార్యాల యంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్ ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు న్యాయ సేవలు, వివిధ చట్టాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి కె. సురేష్ మాట్లాడుతూ సమాజం లోని ప్రతి ఒక్కరూ క్రిమినల్, సివిల్ మరియు రెవెన్యూ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆర్థిక స్తోమత లేని నిరుపేదలు సైతం తమ హక్కుల కోసం కోర్టును ఆశ్రయించ వచ్చని, వారికి న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పూర్తిగా ఉచిత న్యాయ సలహాలు, న్యాయ సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం కోదాడ ఆర్డీవో సూర్య నారాయణ మాట్లాడుతూ రెవెన్యూ చట్టాలు, కుటుం బ చట్టాలు, భూ సమస్యల పరిష్కార మార్గాలపై వివరించారు. ఈ కార్యక్రమ ంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, తహసిల్దార్ సంతోష్ కుమార్, న్యాయవాదులు తమ్మినేని హనుమంత రావు, ఉయ్యాల నరసయ్య, కోడూరు వెంకటేశ్వర రావు, మంద వెంకటేశ్వర్లు, సామా నవీన్ కుమార్, దుగ్గి వెంకటేష్ రెవెన్యూ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- **నవంబర్ 29న ఎన్నికలు**
- **అర్హత కలిగిన సభ్యులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి**
- **ఎన్నికల అధికారి యాకూబ్ నాయక్**

నల్గొండ-నవంబర్ 18 (సత్య నిష్ఠ):పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా శాఖ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎన్నికల అధికారి, నల్గొండ ఎంపీడీఓ యాకూబ్ నాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా శాఖ ఎన్నికలు నవంబర్ 29న నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ఎన్నికల్లో సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్న పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులందరూ పాల్గొని తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల అధికారి కోరారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ కన్వీనర్ కొప్పు రాంబాబు మాట్లాడుతూ, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులందరూ ఎన్నికల ప్రక్రియలో ఉత్సాహంగా పాల్గొని, తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని కోరారు. ఉద్యోగుల ఐక్యత, సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేసే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి సభ్యునిపై ఉందన్నారు. ఎన్నికలు అనేవి ప్రజాస్వామ్యానికి ప్రతీకలని, ప్రతి ఒక్కరి అభిప్రాయానికి, ఓటుకు సమానమైన విలువ ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను ఎలాంటి విభేదాలకు తావులేకుండా, పరస్పర గౌరవం, సోదరభావం, స్నేహపూర్వక వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, ఎన్నికల అనంతరం ఉద్యోగులందరూ ఐకమత్యంతో సంఘ అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి కలిసికట్టుగా కృషి చేయాలని రాంబాబు ఆకాంక్షించారు.

గీత కార్మికుల పింఛన్ల మంజూరులో అక్రమాలపై విచారణ జరిపించాలి

- **అర్హులైన గౌడ కులస్తులకు మాత్రమే పింఛన్లు అందించాలి**
- **అనంతు గురవయ్య గౌడ్**

సత్య నిష్ఠ-గరిడేపల్లి: తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కోసం మంజూరు చేస్తున్న పింఛన్ల విషయంలో అర్హతలను పక్కనపెట్టి గౌడ కులస్తుల కాకుండా ఇతర కులాలకు చెందిన వారికి ఎలా జారీ చేస్తున్నారో సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని సర్దార్ సర్వాయి పాపన్న సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు, పొనుగోడు గౌడ సంఘ నాయకుడు అనంతు గురవయ్య గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ మండలం పొనుగోడు గ్రామంలో ఎంతోమంది పేద, అర్హులైన గౌడ కులస్తులు ఉన్నప్పటికీ వారికి గీత కార్మికుల పింఛన్లు అందకుండా, యాదవ కులానికి చెందిన వారికి గౌడ కుల ధ్రువీకరణ పత్రాలు ఎలా జారీ



చేస్తున్నారా? లేక ఉద్దేశపూర్వకంగానే అర్హత లేని వారికి ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్నారా? అని నిలదీశారు. పొనుగోడు గ్రామంలో ఇప్పటివరకు ఇతర కులాలకు చెందిన ఎంతమందికి గౌడ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారు? వాటి ఆధారంగా ఎంతమంది గీత కార్మికుల పింఛన్లు పొందుతున్నా రు? అనే వివరాలను అధికారులు బహిర్గతం చేయాలని కోరారు. ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, క్షేత్రస్థాయి లో అర్హతలను పరిశీలించి, నిజమైన గౌడ కులస్తులకు మాత్రమే గీత కార్మికుల పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గరిడేపల్లి మండలంలోని వందలాది మంది గౌడ కులస్తులతో కలిసి ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అనంతు గురవయ్య గౌడ్ హెచ్చరించారు.

అయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారం వెనుక ఎవరి ప్రమేయం ఉందో తేల్చాలని డిమాండ్ చేశారు. గౌడ కులానికి సంబంధం లేని వారికి గౌడ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో ఎక్సైజ్ శాఖ అధికారుల పాత్ర ఏమిటని ప్రశ్నించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సరైన విచారణ చేయకుండా సర్టిఫికెట్లు


నల్లగొండ కార్పొరేషన్ కమిషనర్ బదిలీ.. ఇన్‌ఛార్జ్‌గా శ్రీజారెడ్డి

నల్గొండ, నవంబర్ 18 – సత్య నిష్ఠ: నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. వంశీకృష్ణ ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇన్‌ఛార్జ్ కమిషనర్‌గా మిర్యాలగూడ కమిషనర్ శ్రీజారెడ్డిని నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్‌పై ఆకస్మాత్తుగా బదిలీ వేటు పడటం కార్పొరేషన్ వర్గాల్లో ఒక్కసారిగా కలకలం రేపింది. ఈ ఆకస్మిక నిర్ణయం వెనుక ఉన్న కారణాలేమిటన్నది ప్రస్తుతం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



బొరవాణి ఎస్సీ కాలనీలో ప్రజలకు ఇబ్బందులు

- బాటలో అడ్డంకులు, ప్లాట్లో ముళ్ళు తొలగించాలని గ్రామస్తుల వినతి
- పంచాయతీకి వినతిపత్రం అందజేసిన ముప్పిడి మారయ్య



నార్కెట్‌పల్లి, నవంబర్ 18 - సత్యనిష్ఠ : బొరవాణి గ్రామ ఎస్సీ కాలనీలో ప్రజలు రెండు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని గ్రామస్తుడు ముప్పిడి మారయ్య గ్రామ పంచాయతీకి వినతిపత్రం అందజేశారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, కార్యదర్శి స్వయంగా వచ్చి పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఎక్కిరి వెంకటయ్య గారి ఇంటి స్థలంలో కొన్ని సంవత్సరాల నుంచి చెట్లు పెరిగి, ముళ్ళు పేరుకుపోయి ఉన్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. దానివల్ల పాములు, పురుగులు పక్క ఇళ్లలోకి వస్తున్నాయని, దీంతో పిల్లలు, పెద్దలు భయంతో జీవిస్తున్నారని తెలిపారు. ఇది చాలా ప్రమాదకరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.బొంతల శీను గారి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి బాటలో ఇటుకలు, ఇసుక అడ్డుగా పోసి ఉంచారని, దానివల్ల బండ్లు వెళ్లడం లేదని, నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఊరిలో ఎలాంటి సమస్యలు లేకుండా ఈ రెండు ఇబ్బందులను తొలగించి బాటను క్లియర్ చేయాలని, ప్లాట్లోని ముళ్ళను తొలగించాలని గ్రామస్తులు పంచాయతీని కోరారు.

పోలీస్ అక్క - విద్యార్థినిలకు భరోసా



కోదాడ - నవంబర్ 18 (సత్యనిష్ఠ) సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి సూచన లతో, కోదాడ సబ్ డివిజన్ ఇన్చా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ ఎస్ ఐ మల్లేష్ విద్యార్థినుల్లో భద్రతా భావన పెంపొందించడం, మహిళల రక్షణపై "పోలీస్ అక్క" కార్యక్రమం ను తమ్మర బండ పాలెంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి విద్యాసంస్థలో విద్యార్థిను లకు భరోసాగా నిలవడమే 'పోలీస్ అక్క' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా పోలీస్ అక్క ను సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, బాల్య వివాహాల నివారణ, మాదక ద్రవ్యాల దుష్ప్ర భావాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తి గత వివరాలు, ఓటీపీలు, బ్యాంకు సమాచారం పంచుకో వద్దని విద్యార్థిను లకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్--112, షీ టీమ్స్, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్--1930 సేవలను వినియోగించు కోవాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ రామయ్య, కానిస్టేబుళ్లు సాయి జ్యోతి, నాగేంద్ర బాబు, సౌజన్య, విద్యార్థిని విద్యార్థిలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఐకేఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అశోక్ దావలే, విజూ కృష్ణన్, కోశాధికారిగా పుష్పేంద్ర త్యాగి

- ఆఫీస్ బేరర్లుగా 27 మంది
- 86 మందితో సికేసి, 167 మందితో ఏఐకేఎస్ కమిటీ ఏర్పాటు

నల్గొండ, నవంబర్ 19-సత్యనిష్ఠ: అఖిల భారత కిసాన్ మహాసభ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అశోక్ దావలే, విజూ కృష్ణన్, కోశాధికారిగా పుష్పేంద్ర త్యాగి ఎన్నికయ్యారు. నల్లగొండలోని సారంపల్లి మల్లారెడ్డి నగర్‌లో గల అచ్యుతానంద్ హాల్లోని శంకరయ్య వేదికగా జరుగుతున్న ఏఐకేఎస్ 36వ జాతీయ మహాసభలో బుధవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మొత్తం 167 మందితో ఏఐకేఎస్ జాతీయ కమిటీని ఏర్పాటు చేశారు. అందులో నుంచి 86 మందితో సెంట్రల్ కిసాన్ కౌన్సిల్ ను ఏర్పాటు చేశారు. 27 మందిని ఆఫీస్ బేరర్లుగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా హన్నన్ మొల్లా, అమ్రారామ్, ఈపి జయరాజన్, అమాల్ హల్దార్, ఏం. విజయ్ కుమార్, ఎస్.కే. ప్రీజా, ఇంద్రజిత్ సింగ్,





జితేందర్ చౌదరి, బాదల్ సరోజ్, వినోద్ కుమార్, ముక్తుసింగ్, డి.రవీందర్ ఉండనున్నారు. సంయుక్త కార్యదర్శులుగా పి. కృష్ణ ప్రసాద్, అవదేశ్ కుమార్, మరియం దావలే, కెఎన్ బాలగోపాల్, వల్సన్ పనోలి, అజిత్ నావలే, రతన్ దాస్, పరేష్పాల్, టీ. సాగర్, పోతినేని సుదర్శన్, స్వామి నటరాజన్, ప్రభాకర్ రెడ్డి ఉండనున్నారు.తెలంగాణ నుంచి ఏఐకేఎస్ జాతీయ కమిటీలోకి 8 మంది ఎన్నికయ్యారు. అందులో టీ సాగర్, పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, బి రాంబాబు, పి.జంగారెడ్డి, కందాల ప్రమీల, మూడ్ శోభన్ ఉన్నారు. వీరిలో నుంచి సికేసిలోకి టీ.సాగర్, పి.సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి ఎన్నికయ్యారు.ఆంధ్రప్రదేశ్ నుంచి ఏఐకేఎస్ జాతీయ కమిటీలోకి ఐదుగురిని తీసుకున్నారు. అందులో ప్రభాకర్ రెడ్డి, వి.కృష్ణయ్య, సూర్యనారాయణ, ఏం.హరిబాబు, బి బలరామ్ ఉన్నారు. వీరిలో నుంచి సీకేసీలోకి ప్రభాకర్ రెడ్డి, కృష్ణయ్య, ఎం హరిబాబును తీసుకున్నారు.

కార్మికుల హక్కుల సాధన కోసం డిసెంబర్ 1న చలో ఢిల్లీ

- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కె. యాకూబ్ పిలుపు

సత్య నిష్ఠ ఆర్ సి గరిడేపల్లి: కార్మికుల హక్కుల సాధన కోసం డిసెంబర్ 1న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కె. యాకూబ్ పిలుపుని చ్చారు. బుధవారం గరిడేపల్లిలోని ఎంఎస్ భవన్‌లో జీపీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షులు కొండ సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.కె. యాకూబ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికుల హక్కులను కాలరా



స్తోందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం రూ.42,000, కనీస పెన్షన్ రూ.21,000 చెల్లించాలని డిమాండ్‌చేశారు. దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకు న్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకు రావడం వల్ల కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, స్వేచ్ఛకు భంగం కలుగుతుందని అన్నారు. కొత్త లేబర్ కోడ్‌ల అమలుతో కార్మికులపై పని భారం పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల ను పర్మినెంట్ చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా డిసెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు దేశ రాజధాని ఢిల్లీలో లక్షలాది మంది కార్మికులతో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఆందోళనలో 50 శాతం మంది మహిళా కార్మికులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహి స్తామని ఆయన స్పష్టం చేశారు. డిసెంబర్ 1న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమంలో జీపీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు కొండ సైదులు, గోపగాని సత్యం, రావుల వెంకన్న, సుధీర్ రెడ్డి, నర్సిరెడ్డి, మచ్చ వీరస్వామి, మహేష్, సిద్ధయ్య, సీతమ్మ, అమరవరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరులో నిర్వహిస్తున్న తొలి కామన్వెల్త్ పార్లమెంటరీ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్

కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ - నవంబర్ 18 (సత్యనిష్ఠ) బెంగళూరు లోని విధాన్ సౌధలో తొలిసారిగా నిర్వహించిన కామన్వెల్త్ పార్లమెంటరీ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్‌లో కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి రెండు రోజులుగా పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలు, శాసన వ్యవస్థల బలోపేతం, ప్రజా ప్రతినిధుల బాధ్యతలు, ప్రజా సమస్యల పరిష్కారంలో చట్ట సభల పాత్ర వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈ సదస్సులో



వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజా ప్రతినిధులతో అభి ప్రాయాలను పంచు కోవడంతో పాటు, వారి అనుభవాల ద్వారా పలు నూతన విషయాలను తెలుసు కునే అవకాశం లభించిందని పద్మావతి రెడ్డి తెలిపారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, శాసన వ్యవస్థల పటిష్టత, సమర్థ వంతమైన పాలన దిశగా ఇలాంటి జాతీయ స్థాయి సదస్సులు ఎంతో విజ్ఞాన దాయకంగా, దోహద కరంగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు. నిన్న, ఈరోజు జరిగిన ఈ పార్లమెంటరీ సదస్సులో పాల్గొనడం ఎంతో సంతోషం, మంచి అనుభూతిని ఇచ్చాయని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు.

హలో తెలంగాణ ఉద్యమ కారుడ - చలో మేడారం



- **డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు**

కోదాడ - నవంబర్ 18 (సత్యన్నిష్ఠ) కోదాడ పట్టణం లోని హుజూర్నగర్ రోడ్ లో గల తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు నివాసంలో సూర్యాపేట జిల్లా ఉద్యమ కారుల సమావేశం నిర్వహించడం జరిగింది. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం సూర్యపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇస్తానన్న హామీలను నెర వేర్చే దిశగా పని చేస్తుందని, ఉద్యమ కారుల సంక్షేమానికి తోడ్పాటు అందిస్తుందని, త్వరలో ఉద్యమ కారులను గుర్తించుటకు వెబ్సైట్ ప్రారంభిస్తుందని,ఆ వెబ్సైట్ నందు ఉద్యమ కారులందరూ తమ యొక్క పేరును, కేసుల వివరాలను, బైండోవర్ వివరాలను, నమోదు చేసు కోవాలని పిలుపునిచ్చారు. ఉద్యమ కారుల ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ మాట్లాడుతూ ఈనెల 22 ఆదివారం నాడు మేడారం జరిగే సభను విజయ వంతం చేయాలని, సూర్యపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమ కారులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని, ఉద్యమ కారుల ఐక్యతను చాటాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా తెలంగాణ ఉద్యమ కారులు ఏనుగుల యల్లేశ్వరరావు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, ఎద్దు యాదగిరి, బోయిన పల్లి సత్య నారాయణ, నార బోయిన సత్య నారాయణ, కటారి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లుల ధూళి కాలుష్యంతో 19వ వార్డు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

- **చిన్నపిల్లలు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రభావం**
- **చర్యలు తెలుసాకోవాలి అని**
- **కౌన్సిలర్ వల్లపుదాస్ కృష్ణ గౌడ్**



సత్య నిష్ఠ ఆర్ సి హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు, లింగరిగి రోడ్డులో ఉన్న రెండు రైస్ మిల్లుల నుంచి వెలువడుతున్న ధూళి కాలుష్యంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాస్ కృష్ణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు బుధవారం హుజుర్నగర్ మున్సిపాలిటీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ కు వ మేరకు వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రతిరోజూ ఉదయం నిద్రలేచే సమయానికి ఇళ్ల పరిసరాలు, ఇంటి ఆవరణలు, వీధులన్నీ రైస్ మిల్లుల నుంచి వెలువడుతున్న ధూళితో నిండిపోతున్నాయని తెలిపారు. గాలిలో కలిసిన ధూళి ఇళ్లలోకి చేరడంతో చిన్నపిల్లలు, వృద్ధులు, స్థానిక ప్రజలు దగ్గు, అలర్జీలు, శ్వాసకోశ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల ఆరోగ్యంపై ధూళి కాలుష్యం తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని, ప్రజలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకోలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ప్రజలు పలుమార్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో 19వ వార్డు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్‌లకు వినతిపత్రం అందజేసి, లింగరిగి రోడ్డులోని రెండు రైస్ మిల్లులను వెంటనే తనిఖీ చేయాలని కోరారు. మిల్లుల నుంచి వెలువడుతున్న ధూళిని నియంత్రించేందుకు అవసరమైన కాలుష్య నియంత్రణ పరికరాలు ఏర్పాటు చేయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు తేలితే సంబంధిత మిల్లు యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల ఆరోగ్యానికి ముప్పు కలగకుండా అధికారులు తక్షణమే స్పందించి ధూళి కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ సైదా, టీమ్-19 సభ్యులు షేక్ మీరా పాషా, 18వ వార్డు కౌన్సిలర్ జక్కుల మల్లయ్య, 1వ వార్డు కౌన్సిలర్ నందిగామ శ్రీను, 28వ వార్డు కౌన్సిలర్ మోదాల సైదులు, చిన్నపంగు ప్రవీణ్, చనగాని సైదులు, 19వ వార్డు ప్రజలు పాల్గొని ప్రజా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

అక్రమార్కులకు అడ్డాగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్!

- **59 జీవో అక్రమ రిజిస్ట్రేషన్లకు నకిలీ రసీదుల నుండి నకిలీ డెత్ సర్టిఫికేట్ వరకు మున్సిపాలిటీలో ఏదైనా సాధ్యమే!**

నల్గొండ, నవంబర్ 19-సత్యనిష్ఠ: కారుణ్య నియామకం కోసం ఫేక్ డెత్ సర్టిఫికెట్ లో అడ్డంగా దొరికిన మున్సిపల్ సిబ్బంది, అధికారులు. అందులో అరెస్ట్ ల పర్వం కొనసాగుతుండగానే వెలుగులోకి మరో స్కామ్. పని చేయకుండా వేతనం పొందుతున్న 17 మంది. వేతనం పొందుతున్న వారిలో చోటా నేతల కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధుల కుటుంబ సభ్యులు. ఏళ్ల తరబడి ఈ తతంగం కొనసాగుతున్నా పట్టించుకోని ఉన్నతాధికారులు. గతంలోనూ 59 జీవో కింద అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్లు చేసుకున్న ఘటనలో నకిలీ రసీదులు పెట్టినట్టు తేల్చిన జిల్లా ఉన్నతాధికారులు. నకిలీ ఇంటినెంబర్లతో రసీదులు ఆధారంగా పెట్టిన కొంతమంది వ్యక్తులు. అవి నకిలీవి అని తేలినా వాటిపై దృష్టి పెట్టని మున్సిపల్ అధికారులు, జిల్లా యంత్రాంగం. అవి ఎక్కడ



నుండి వచ్చాయి? ఎవరు జారీ చేశారు? అలాంటి నకిలీ రసీదులు పెట్టి ఇంకా ఎవరైనా అక్రమాలకు పాల్పడ్డారా కోణంలో కనీసం దృష్టి సారించని యంత్రాంగం. కనీసం పోలీసులకు కూడా ఫిర్యాదు చేయని అధికారులు. ప్రతి అక్రమం కీలక అధికారుల కనుసన్నల్లోనే జరిగిందా? పైసా పెడితే చాలు మున్సిపాలిటీలో ఏదైనా సాధ్యమేనా? అధికారులు ఇప్పటికైనా అక్రమార్కుల భరతం పడతారా?

అక్రమ ఫెర్టిలిటీ కేంద్రాలను మూసివేయాలి

డాక్టర్లపై పిడి యాక్ట్ కేసులు పెట్టాలి - జాజుల లింగంగౌడ్



హైదరాబాద్, నవంబర్ 18 - సత్య నిష్ఠ: మహిళల ఆరోగ్యాన్ని, జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్న ఫెర్టిలిటీ కేంద్రాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, వైద్యశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన పేద, మధ్య తరగతి మహిళల పేదరికాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని ఫెర్టిలిటీ సెంటర్లు అక్రమంగా అండాలను సేకరించి లక్షల రూపాయలకు ఐవీఎఫ్ సెంటర్లకు విక్రయాలు స్వీకరిస్తున్నారని, వీటిపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. ఇలా చేసిన డాక్టర్లపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేసి, వారి యొక్క డాక్టర్ రిజిస్ట్రేషన్లను జీవితకాలం రద్దు చేయాలన్నారు.